# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 120 | వరంగల్ | మంగళవారం, 20 జనవరి 2026 | పేజీలు : 02


# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**పాలకుర్తి వాణి, జనగామ:** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాలతో చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు.





# మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్


**పాలకుర్తి వాణి, జనగామ :** ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని స్థానిక ఓం సాయి గార్డెన్ లో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ.. కోటి మహిళలను కోటిశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం.. వివిధ అభివృద్ధి పథకాలను అమలు చేస్తు.. ఆర్థిక భద్రత కల్పిస్తుందన్నారు. జనగాం మున్సిపాలిటీ పరిధిలో గల 354 సంఘాలకు గాను ఒక కోటి 3 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుదన్నారు. శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రుణాలు తీసుకోవడంలో, అట్టి రుణలని తిరిగి చెల్లించడం లో shg సభ్యులు మన జిల్లా లో ముందంజలో ఉన్నారన్నారు. ఆర్డీఓ గోపిరాం, మున్సిపల్ కమిషనర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివ రాజ్ యాదవ్, పట్టణ స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# రాజకీయంగా పద్మశాలీలను బలోపేతం చెందాలి

- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ
- ప్రజా ప్రతినిధులకు సన్మానం.
- మల్కాజిగిరి ఎంపీ ఈటల

**పాలకుర్తి వాణి, హైదరాబాద్** : రానున్న ఎన్నికల్లో పద్మశాలీలు రాజకీయంగా మరింత బలవపేతం చెందాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటేల రాజేందర్ అన్నారు.తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ, సర్పంచ్ గెలుపొందిన పద్మశాలి సర్పంచ్,ఉపసర్పంచ్ ,వార్డ్ మెంబర్లకు హైదరాబాద్ L B నగర్ లోని స్వకుళశాలి భవన్ లో ఘన సన్మానించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,రిటైర్డ్ I A S,& BC intelctuval forum అధ్యక్షులు చిరంజీవులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం గౌర అధ్యక్షులు వేముల బాలరాజు, హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్, హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్య వేదిక జనగామ జిల్లా అధ్యక్షులు కూరపాటి సుదర్శన్ తరుపున జనగామ జిల్లాలోని నూతన పద్మశాలి సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లను సన్మానించారు.పాలకుర్తి , రఘునాథ్ పల్లి , జఫర్గడ్, దేవరుప్పుల తదితరులను సన్మానించారు.సన్మాన కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్య వేదిక జనగామ జిల్లా కమిటి ఉపాధ్యక్షులు పాము భిక్షపతి కోలుకొండ,కోశాధికారి చెన్న ఉపేందర్,కొడకండ్లా , సోషల్ మీడియా కార్యదర్శి దేవసాని నరేష్ బమ్మెర,తెలంగాణ చేనేత ఐక్య వేదిక పాలకుర్తి మండల అధ్యక్షులు వైట్ల రామ్మూర్తి, సహాయ కార్యదర్శి మాచర్ల అనిల్ గూడూరు పాలకుర్తి మండల పద్మశాలి సంఘం పూర్వ అధ్యక్షులు దేవసానీ కృపాకర్ పద్మశాలి కులభాంధవులు దిడ్డి రాజహంస,చెన్న వేణు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ సత్య శారదతో పెద్ద తండా నాయకులు

**పాలకుర్తి వాణి, వరంగల్ :** వరంగల్ కలెక్టర్ సత్య శారదతో పెదతండ ప్రజాప్రతినిధులు సమావేశమయ్యారు. తదనంతరం సర్పంచ్ వినోద రవీందర్ మాట్లాడుతూ.. సంగెం మండలంలోని సర్పంచ్ లు అందరూ కృతజ్ఞతలు తెలిపారన్నారు. గంగాదేవిర పల్లి గీసుకొండ మండలం ఆదర్శ గ్రామ పంచాయతీ అయినటువంటి గ్రామ పంచాయతీ ఓరియెంటేషన్ శిక్షణ ప్రోగ్రామ్ లో అందరు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తేడ లేకుండా అందరినీ కలుపుకొని మీ గ్రామం లో డెవలప్ మెంట్ చేసే బాధ్యత మీపై ఉందన్నారు. ముఖ్యంగా ఒకే గ్రామంలో భార్య భర్తలు సర్పంచ్, ఉప సర్పంచ్ కావడంతో తెలంగాణ రాష్ట్రం మొత్తం మీ గురించి చర్చ చేయడం జరుగుతుందని కాబట్టి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు.



## గ్రామీణ అభివృద్ధి పనుల సందర్శన

**పాలకుర్తి వాణి, జనగామ :**

జిల్లాలో పలు సందర్శనలకు వచ్చిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ శృతి ఓజా కి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పూల మొక్కని అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని రంగరాయగూడెం లో పీఎంకేఎస్‌వై పథకం కింద నిర్మించిన చెక్‌డ్యామ్, గ్యాబియాన్ నిర్మాణాన్ని కలెక్టర్ తో పాటు కమిషనర్ తనిఖీ చేశారు. తరువాత మీదికొండ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం అమలుపై గ్రామస్తులతో అలాగే.. పీఎంకేఎస్‌వై పథకం లబ్ధిదారులతో సమావేశమయ్యారు. రఘునాథపల్లి ఎంపీడీఓ కార్యాలయం కి వెళ్లి.. కంప్యూటర్ కేంద్రాన్ని తనిఖీ చేసి, ఉపాధి హామీ కూలీలకు వేతనాలు సకాలంలో చెల్లిస్తున్నారా లేదా అని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. డిఆర్డీఓ వసంత, జి. చంద్రశేఖర్ (ఏడీఆర్‌డీఓ), వెంకట్ రెడ్డి (డీఎల్‌పీఓ), శ్రీనివాస్ రెడ్డితో సహా సంబంధిత మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు ఉన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, తొర్రూరు** : తొర్రూరు పట్టణంలోని బిఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా (MEPMA) మరియు తొర్రూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల సబ్సిడీ పంపిణీ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ,మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి కుటుంబాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, సబ్సిడీలు అందిస్తూ వారి జీవితాల్లో భరోసా కల్పిస్తున్నదని తెలిపారు. ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో భాగంగా తొర్రూరు పట్టణానికి చెందిన 114 స్వయం సహాయక సంఘాలకు రూ.22,30,982/ విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్ధిదారులైన మహిళలకు అందజేశారు. ఈ రుణాలను ఉపయోగించి మహిళలు చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించి ఆర్థికంగా స్వావలంబన సాధించాలని వారు సూచించారు. అలాగే మహిళలు సంఘటితంగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని, స్వయం సహాయక సంఘాలు సామాజిక మార్పుకు శక్తివంతమైన వేదికలని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మహిళలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారు మధుసూదన్ రాజు, మున్సిపల్ కమీషనర్ శ్యాంసుందర్, తాసిల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మెప్మా అధికారులు, తొర్రూరు పురపాలక సంఘ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## సీఎం కప్‌కు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**మహబూబాబాద్, (నేటి జ్వాల)** : సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించడమే సీఎం కప్ క్రీడా పోటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341